తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
3 మార్చి 2024
సంపుటి : 01
సంచిక :275
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు



-నిర్వాసితుల గురించి ఎందుకు మాట్లాడలేదు
-కాళేశ్వరంపై కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి
-నిపుణుల సూచనల మేరకే మేడిగడ్డ మరమ్మత్తులు
-మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

తరంగాలు/మంథని

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కాకముందే.. ఆరు గ్యారంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హామీల అమలు భారాస నేతలకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 'గృహ జ్యోతి' కార్యక్రమాన్ని -మిగతా 2 లో

# 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం



పథకం అమలుకు సిఎం రేవంత్ కసరత్తు

- సొంత జాగా ఉంటే ఐదులక్షలు
- జాగా లేనివారికి భూమితో పాటు ఐదులక్షలు
- విధివిధానాలు రూపొందించాలని ఆదేశాలు
- 11న పథకం ప్రారంభించేలా ఏర్పాట్లు




తరంగాలు/హైదరాబాద్

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ -మిగతా 2 లో



## అమ్మ ఫోన్ కాల్‌తో ప్రాణాలు దక్కాయి

తరంగాలు/బెంగళూరు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు ఘటన నుంచి ఓ టెక్కీ అనూహ్యంగా బయటపడ్డాడు. ఈ విషయాన్ని అతనే స్వయంగా చెప్పాడు. అమ్మచేసిన ఒక ఫోన్ కాల్ తనను కాపాడిందని కుమార్ అలంకృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తెలిపాడు. ఆ ఫోన్ కాల్ తనకు తల్లి నుంచి వచ్చిందని.. పేలుడు సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే తాను ఆ కాల్‌ను స్వీకరించడానికి బయటకు వచ్చానని అతను పేర్కొన్నాడు. ఈ పరిణామంతో తల్లి ఒక దేవత అనే విషయం నిరూపితమైందని ఆ టెక్కీ ఒక మీడియాకు -మిగతా 2 లో

# బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

- మల్కాజిగిరి దక్కించుకున్న ఈటెల రాజేందర్
- పార్టీలో చేరిన బిబి పాటిల, భరత్‌లకు చోటు



తరంగాలు/న్యూఢిల్లీ,

రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించగా ముగ్గురు సిట్టింగ్ ఎంపిలకు తిరిగి అవే స్థానాలు దక్కాయి. ఈటెల రాజేందర్ మల్కాజిగిరి నుంచి సీటు దక్కించుకున్నారు. మెదక్‌పై రఘునందన్ రావు విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది -మిగతా 2 లో

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

-పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు
-అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



తరంగాలు/హైదరాబాద్,

అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖపై అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ -మిగతా 2 లో



## 195మందితో బిజెపి తొలిజాబితా

-వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా
-దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్
-గుణ నుంచి జ్యోతిరాదిత్య..పోరుబందర్ నుంచి మన్సూఖ్
-జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణవాసులు

తరంగాలు/న్యూఢిల్లీ,

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి -మిగతా 2 లో



## భద్రాద్రి ఎఇవోపై విచారణకు ఆదేశాలు

తరంగాలు/భద్రాద్రి కొత్తగూడెం,

అవినీతి ఆరోపణలపై భద్రాద్రి రామాలయ ఏఈవో శ్రావణ్ కుమార్‌పై విచారణ చేపట్టారు. భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వసతి గదుల నిర్మాణం అనుమతుల కోసం తమ వద్ద నుండి దేవస్థానానికి చెందిన ఏఈవో రూ.17లక్షలు తీసుకున్నారంటూ ఇటీవల ఆరోపణలు వచ్చాయి. ఈ -మిగతా 2 లో

# మ్యాన్‌హోల్లోకి దిగి ముగ్గురు మృతి



తరంగాలు/హైదరాబాద్,

మార్చి 1న హైదరాబాద్‌లోని కుల్సుంపురా వద్ద మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేస్తుండగా ఊపిరాడక ముగ్గురు పారిశుధ్య కార్మికులు మృతి చెందిన ఘటన నగరంలో కలకలం రేపింది. మృతులను ఎం శ్రీనివాస్ (40), వి. హన్మంత్ (42) ఎం. వెంకటేశ్వర్ రావు (40) గా గుర్తించారు. కుల్సుంపురా సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. మన్మోహన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 1న శ్రీనివాస్ మ్యాన్‌హోల్ శుభ్రం చేయాడానికి కవర్ తెరిచాడు. బ్యాలెన్స్ తప్పి అందులో పడిపోయాడు. శ్రీనివాస్‌ను -మిగతా 2 లో

# టీఎస్ ఆర్టీసీకి అవార్డుల పంట

పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు అవార్డులు
హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్





తరంగాలు/హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం

(మొదటి తరువాయి)

నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి



సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలన్నారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ది జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

## బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

(మొదటి తరువాయి)

మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది. భరత్ ప్రసాద్ ఎంపి రాములు తనయుడు. బిబి పాటిల్ నిన్ననే బిజెపిలో చేరారు.

## మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

(మొదటి తరువాయి)

ఆయన ప్రారంభించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చుక్కనీరు రాలేదన్నారు. ఇప్పటికైనా భారాస నేతలు మేడిగడ్డను సందర్శించారు. ప్రాజెక్టు సురక్షితం కాదని మేం కాదు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులే చెప్పారు. దీని నిర్మాణానికి రూపకల్పన చేసిన కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ మరమ్మతులు నిపుణుల సూచన మేరకు జరుగుతాయి. వారు వీరు చెప్పారని.. సలహాలపై మరమ్మతులు చేపడితే ప్రాజెక్టు మళ్లీ కుంగిపోతుంది. ఇంజినీర్లు, నిపుణుల సూచనల కోసం ప్రభుత్వం వేచిచూస్తుందని శ్రీధర్‌బాబు తెలిపారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రాజెక్ట్ సందర్శనలో కనీసం భూ నిర్వాసితుల సమస్యలపై ఎందుకు మాట్లాడ లేదన్నారు. మేడిగడ్డ నష్టానికి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉండగా కాళేశ్వరం ప్రాజెక్ట్ రక్షణ, మరమ్మత్తుల కోసం చర్యలు ఎందుకు చేపట్టలేదో కేటీఆర్ ప్రజలకు చెప్పాలన్నారు. ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందలేన్నారు. ప్రాజెక్ట్ రక్షణ చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఇంజినీర్ల సూచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. విడతల వారీగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. మంథని వద్ద రెండు జిల్లాలో పరిధిలో గోదావరిపై బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు.

## అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

(మొదటి తరువాయి)



కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## భద్రాద్రి ఎఇవోపై విచారణకు ఆదేశాలు

**(మొదటి తరువాయి) చెందిన ట్రస్ట్ సభ్యులు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషర్‌కు, దేవస్థానం ఈవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నివేదికలు పంపాలంటూ దేవస్థానం అధికారులను.. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. దీంతో ఆలయ ఈవో రమాదేవి.. అంతర్గత విచారణ ప్రారంభించారు. అనంతరం నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. దాతల నుండి డబ్బు తీసుకునే ఆరోపణలపై ఏఈవో శ్రావణ్ కుమార్‌ని వివరణ కోరుతూ దేవస్థానం ఈఓ రమాదేవి మెమో జారీ చేశారు.**



## టీఎస్ ఆర్టీసీకి అవార్డుల పంట




(మొదటి తరువాయి)

మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు

## మ్యాన్‌హోల్లోకి దిగి ముగ్గురు మృతి

(మొదటి తరువాయి)



కాపాడేందుకు తోటి కార్మికులు హన్మంత్, వెంకటేశ్వర్‌రావు మ్యాన్‌హోల్‌లోకి దిగారు. అయితే వారు విషవాయువు పీల్చి స్పృహతప్పి పడిపోయారు. దీంతో వీరు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కాగా.. వారిని ఆదుకునేందుకు ప్రయత్నించిన మరో కార్మికుడు జీవన్ రాజ్ విషవాయువు పీల్చడంతో అస్వస్థతకు గురయ్యాడు. బాధితులు అయ్యప్ప ఇన్‌ఫ్రా కాంట్రాక్టు ఏజెన్సీ రోజువారీ వేతనంపై పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ అయ్యప్ప ఇన్‌ఫ్రా తమ కార్మికులకు శ్వాస మాస్కులు అందించడంలో విఫలమైందని, ఇది ముగ్గురు వ్యక్తుల మరణానికి దారితీసిందని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పారిశుధ్య కార్మికుల మృతిపై కాంట్రాక్టు ఏజెన్సీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 195మందితో బిజెపి తొలిజాబితా

(మొదటి తరువాయి)

మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రుఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేథోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

## అమ్మ ఫోన్ కాల్‌తో ప్రాణాలు దక్కాయి

(మొదటి తరువాయి)



ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఈ ఘటనపై శనివారం అలంకృత్ మాట్లాడుతూ.. 'మా ఆఫీస్ నుంచి రామేశ్వరం కేఫ్ చాలా దగ్గరలోనే ఉంటుంది. నేను అక్కడ భోజనం చేయడానికి వెళ్లాను. ఇడ్లీ / దోస ఆర్డర్ చేశాను. నా ఆర్డర్ రాగానే.. కూర్చోవడానికి ఒక టేబుల్ వద్దకు వెళ్తుండగా.. నాకు అమ్మ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో.. అమ్మతో మాట్లాడేందుకు నేను కేఫ్ నుంచి బయటకొచ్చాను. ఇంతలోనే రెస్టారెంట్ నుంచి పేలుడు శబ్దం వినిపించింది. ఈ ఘటన జరిగినప్పుడు నేను ఆ కేఫ్ నుంచి 10-15 మీటర్ల దూరంలో ఉన్నాను' అని చెప్పుకొచ్చాడు. తొలుత తాను గ్యాస్ సిలిండర్ పేలిందేమోనని భావించానని అన్నాడు. అనంతరం బాంబు పేలుడు అని తెలిసి షాక్‌కు గురయ్యానని, తల్లి నుంచి ఫోన్ కాల్ రావడం వల్లే తాను ఆ సంఘటన నుంచి తప్పించుకోగలిగానని పేర్కొన్నాడు. ఇదిలావుండగా.. శుక్రవారం ఈ పేలుడు సంభవించడానికి కొన్ని నిమిషాల ముందు రామేశ్వరం కేఫ్ ప్రాంగణంలో ఒక వ్యక్తి బ్యాగ్‌తో వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు ఈ బ్యాగ్‌ను కేఫ్‌లో ఉంచి, టైమర్ ఆన్ చేసి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనుమానితుడితో పాటు కనిపించిన మరో వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన నిందితుడు మాత్రం.. తన ముఖానికి ముసుగు, గ్లాసెస్.. తలకు క్యాప్ పెట్టుకొని కెమెరాలకు చిక్కాడు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు.. ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# రెండో విడత గొర్రెలపంపిణీనీ నగదు ద్వారా పంపిణీ చేయాలి

**-జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్.**
**-తొర్రూరు జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం**



తరంగాలు/తొర్రూరు

ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి కి జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ నీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడంపై ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఒక్క డీడీకి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్ల కురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టుకున్న పట్టించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. డీడీలు కట్టడానికి మిత్తిలకు తెచ్చి బంగారం కుదరపెట్టి గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారు. కట్టిన డబ్బులకు మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు పంపిణీ చేస్తామని మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదు. అనేక దఫాలుగా అధికారులను కలిసినప్పటికీ ప్రయోజనం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన వారు అప్లికేషన్ పెట్టుకోండి డబ్బులు రిటన్ ఇస్తామని చెప్తున్నారు. డబ్బులు కట్టి సంవత్సరలు గడుస్తున్నాయి. వాటికి మిత్తిలు చాలా పెరిగాయి. ఇప్పుడు డబ్బులు రిటన్ ఇస్తే గొల్ల కురుమల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత మిగిలిన గొల్ల కురుమల అందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షల రూపాయలతో ఎలాంటి అవకతవకలు లేకుండా నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బసనబోయిన వినోద్, మహేష్, రాజేష్, సర్వి నాగరాజు, బొమ్మనబోయిన కొమరయ్య, బొల్లం నరేష్, నూకల మణి, చిన్నాల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి




తరంగాలు/తొర్రూరు

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు 500 గ్యాస్ సిలిండర్ మరియు గృహజ్యోతి 200 యూనిట్ల లోపు కరెంటు పథకాలను ప్రారంభించారు మహబూబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల్లో భాగంగా తొర్రూర్ లోని ఫస్ట్ వార్డు చింతలపల్లి రోడ్డులో ఈరోజు గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 లకే గ్యాస్ సిలిండరు మరియు గృహజ్యోతి పథకం ఇవి ఎంతో ఉపయోగకరమైనవని వీటిని అందరూ ఉపయోగించుకోవాలని ఇంకా ఈ పథకంలో అప్లికేషన్ చేసుకొని వారు ఉంటే చేసుకోవాల్సిందిగా కోరారు ఎవరు కూడా పథకాలు అందలేదని నిరాశ పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అందేలా కృషి చేస్తానన్నారు గత ప్రభుత్వం చేపట్టిన కొన్ని కార్యక్రమాలు మధ్యలోనే నిలిచిపోవడం జరిగిందని అవి తాత్కాలికంగానే నిలిపివేయడం జరిగిందని త్వరలో ఆ పనులన్నీటిని తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




# ప్రభుత్వ ఆసుపత్రిని హబ్ గా మార్చిన వైద్యులు

**-డిప్యూటీ డిఎంహెచ్ఓ జన్మదిన వేడుకలు..**
**-ఆపరేషన్ థియేటర్ను హబ్ గా మార్చిన వైనం..**
**-ఆటపాటలతో కేక్ కటింగులు రోగులను పట్టించుకోని వైద్యులు**







తరంగాలు న్యూస్ తొర్రూర్:

వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్టుగా ఉంది. ఈ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉన్న వైద్యమందక రోగులు అవస్థలు పడుతున్నారు. ఒక్క రోజుకు ఈ ఆస్పత్రికి 300ల పైనే ఔట్ పేషెంట్లు వస్తారు. అన్ని రోగాలకూ ఒక్కటే మందు అన్న చందగా వైద్యులు ప్రవర్తిస్తున్నారు. ఇక్కడ పనిచేసే వైద్యులు ఇష్టానుసారం విధులకు హాజరవుతున్నారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్వో జన్మదిన వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌండ్ బాక్సులు పేట్టి పేద బొబ్బలతో అరుస్తు పార్టీ లాగా చేశారని చర్చనీంశంగా మారింది, ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎవరుకూడ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు ఆసుపత్రిలో ఉన్న అన్ని గదులకు తాళాలు వేసి ఆపరేషన్ థియేటర్ హాల్ ను మాత్రం తెరచి ఉంచి.. ఆటపాటలతో డీజే మోతలతో ఆపరేషన్ థియేటర్ ని డీజే హబ్ గా మార్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే శనివారం మురళీధర్ పుట్టినరోజు కాబట్టి ఆసుపత్రిలో సౌండ్ బాక్స్ లు పెట్టి బిర్యానీ వండించి అందరికీ బిర్యానీ పార్టీ మరియు మందు పార్టీ ఇచ్చి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎంతో మేలు జరిపే వైద్యులే ఈ విధంగా ఫంక్షన్లు జరుపుకుంటే మరి వైద్యం కోసం వచ్చిన రోగులను ఎవరు పట్టించుకోవాలని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ థియేటర్ ఆసుపత్రి మొత్తం దద్దరిల్లేలా సౌండ్ బాక్సులు పెట్టి ఇస్ ద లెజెండ్ అనే నినాదంతో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు సిబ్బంది తెలిపారు. అసలు వైద్యులు ఉన్నది ప్రజలకు వైద్యం అందించేందుకు లేక వైద్యులు మందు పార్టీలతో భజనలు చేసుకునేందుకు అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం కోసం వచ్చాను..తాళాలు వేశారు పెద్దవంగర నుండి వైద్యం కోసం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాను. కానీ ఆసుపత్రిలో అన్ని రూములకు తాళాలు వేసి వెనక ఆపరేషన్ థియేటర్ హాల్లో సౌండ్ బాక్సులు పెట్టి పార్టీ చేసుకుంటున్నారు. వైద్యం కోసం వచ్చిన నన్ను మాత్రం ఎవరు కూడా పట్టించుకోలేదు. దయచేసి ప్రజలకు మేలు జరిగే విధంగా వైద్య సేవలు అందించే విధంగా సంబంధిత అధికారులు మేలు చేయాలని కోరుకుంటున్నాను. కుమార్ పెద్దవంగర




# బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శిగా మందుల మహేష్ నియామకం

**-బిఎస్పీ నర్సింహులపేట మండల అధ్యక్షులు బానోత్ రాజేందర్ నాయక్**



తొర్రూరు/నర్సింహులపేట:-

బహుజన్ సమాజ్ పార్టీ నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన మందుల మహేష్ ను నియమించినట్లు బిఎస్పీ నర్సింహులపేట మండల అధ్యక్షులు బానోత్ రాజేందర్ నాయక్ తెలిపారు. మండల నిర్మాణంలో భాగంగా చురుకైన వారిని వివిధ పదవుల్లో నియమిస్తున్నట్లు అన్నారు. ఈసందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి మందుల మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతొ మండల ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన బిఎస్పీ మండల, అసెంబ్లీ, జిల్లా నాయకులకు మండల నిర్మాణ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని ఆరెస్పి బాటలో అడుగులేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పెండ్లి స్రవంతి



తరంగాలు /సంగెం

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ రిక్రూట్మెంట్ బోర్డు శుక్రవారం రాత్రి ప్రకటించిన ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఫలితాలలో మొండ్రాయి గ్రామంలోని పెండ్లి రాములు- రామనీల దంపతుల ఏకైక కుమార్తె పెండ్లి స్రవంతి ఇంగ్లీష్ సోషల్ స్టడీస్ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ గా ఒకే రోజు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ ఒకే రోజు రెండు ఉద్యోగాలు వస్తాయని అనుకోలేదని ఈ విజయానికి కారణం నా భర్త పెంతాల నవీన్ అన్నారు. నన్ను ఎల్లప్పుడూ వెన్నంటి ప్రోత్సహించి, ఇచ్చిన సలహాలు, ధైర్యం వలనే ఈ విజయం సాధ్యం అయింది అన్నారు. అలాగే నాకు సపోర్ట్ చేసిన అమ్మా నాన్న,అత్త మామయ్యలకు,కుటుంబ సభ్యులకు,బంధువులకు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలిపింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు బంధువులు స్రవంతికి శుభాకాంక్షలు తెలిపారు.

# గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి

**- వర్ధంతి సభలో జూలకంటి**




తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

గాద శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాదె శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రామచంద్రపురం గాదె శ్రీనివాస్ రెడ్డి స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రాంతంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల పక్షాన అనేక పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని చెప్పారు. పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక ఉద్యమాలు సాగించి ఎంతో మంది పేదలకు ఇండస్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు జరిపి పార్టీ బలోపేతం కు పాటుపడ్డారన్నారు. ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, గాదె పద్మ, కోటి రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, కోడి రెక్క మల్లయ్య, గోవర్ధనా, వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రామారావు,పాపా నాయక్, బిక్షం, కె.రమేష్, కృష్ణయ్య,నాగేంద్ర ప్రసాద్, పులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం మన అందరి భాద్యత

**-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి**
**-డాక్టర్ అనితా రెడ్డి**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: పోలియో రహిత సమాజం మన అందరి భాద్యత అని, దానికోసం 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ నేడు (ఆదివారం)ప్రభుత్వం నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమాన్ని 0 నుండి 5 సంవత్సరాల వయస్సు పిల్లలు కలిగిన ప్రతి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ,అలసత్వం వహించకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# డీఎస్ సి నోటిఫికేషన్ తో పాటే టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**–తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్**



తరంగాలు /డోర్నకల్: తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ తో పాటే టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెట్ పరీక్ష నిర్వహించి 6 నెలల సమయం పూర్తి అయిందని, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 2 సార్లు టెట్ పరీక్ష నిర్వహించాల్సి ఉందన్నారు. కానీ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాబోయే పార్లమెంట్ ఎన్నికలకోసం హడావుడిగా టెట్ పరీక్ష నిర్వహించకుండానే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో నిరుద్యోగుల జీవితం ఎంకి పెండ్లాం సుబ్బి చావుకి వచ్చినట్లుగా ఉన్నదని ఏద్దేవా చేసారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చుండబెడితే ఈ ప్రభుత్వం కూడా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి విద్యార్థి నిరుద్యోగులపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోవడం సరికాదన్నారు. గతంలో నిర్వహించిన టెట్ పరీక్ష లో 4 లక్షల మంది పరీక్ష రాయగా ఒక లక్ష మంది మాత్రమే అర్హత సాధించారాని, మిగతా 3లక్షల మంది అర్హత సాధించలేకపోయారు. కావున ప్రస్తుతం డి ఈ డి, బీఈడీ సెకండ్ ఇయర్ విద్యార్థులు లక్ష మంది వరకు ఉన్నారు. వారి భవిషత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, లేని పక్షంలో 4లక్షల మంది టెట్ అభ్యర్థులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే టెట్ కోసం ఆమరణ నిరాహార దీక్షకి కూడా వెనుకాడబొమని ప్రభుత్వాన్ని నీలాదీశారు. తరువాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని పవన్ కుమార్ అన్నారు.


## శ్రీ లక్ష్మీనరసింహ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**– ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్**




తరంగాలు /డోర్నకల్: పాలకుర్తి శ్రీ లక్ష్మి నరసింహ సోమేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శ్రీ లక్ష్మి నరసింహ సోమేశ్వర స్వామి దేవాలయం కు విచ్చేసిన నంబూద్రి బృందం కు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ సాష్టాంగ నమస్కారం చేసి వేద ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయం కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంప్రదాయ వస్త్రాలను వారికి ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్,అలయ చైర్మన్,పూజారులు పాల్గొన్నారు.

## మాలోత్ నెహ్రూ నాయక్ ని కలిసిన గూగులోతు నవీన్



తరంగాలు/ డోర్నకల్: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజల మనసు గెలుచుకున్న మాలోత్ నెహ్రూ నాయక్ ని గుగులోత్ నవీన్ శనివారం సిరోలు మండలం హాట్యాతండలో నెహ్రూ నాయక్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్ గా ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన మాలోత్ నెహ్రూ నాయక్ ని కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తేలియజేసారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ నన్ను ఇంతలా అభిమానించే వారికి రుణపడి ఉంటానని, తెలంగాణ లో గ్రామల అభివృద్ధికి బాటలు వేసె పనిలో ఉంటా అని అన్నారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్ట పడి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండా ఫలితం ఉంటుందని తెలిపారు.

## 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో తప్పనిసరి.



పినపాక/తరంగాలు రేపు మార్చి 3న నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పినపాక మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దుర్గ భవాని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,ప్రతి అంగన్వాడి సెంటర్ లో అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పినపాక ఆరోగ్య కేంద్రం లో సుమారుగా 19 బూతులు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అలాగే క్రాస్ రోడ్ లో 1 మొబైల్ టీమ్ ను కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా జానంపేట ఆరోగ్య కేంద్రం లో 20 బూతులు,1 మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్బంగా తెలిపారు. అలాగే పలు కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 4,5 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో వ్యాక్సినేషన్ ప్రక్రియ ఉంటుందని తెలియజేశారు. చిన్నారుల అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గం పోలియో చుక్కలే అని తెలిపారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్




పినపాక /తరంగాలు పినపాక మండలం ఈ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకటప్పయ్య పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలని సందర్భంగా కోరారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనాలు చీరలు పంపిణీ



పినపాక/తరంగాలు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో భోజనాలు చీరలు పంపిణీ చేశామని చైర్మన్ రాధా తెలిపారు. శనివారం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని రైల్వే గేట్ వద్ద ఉన్న బేడ బుడగ జంగాల 100 కుటుంబాలకు పంపిణీ చేశామని చైర్మన్ గంట రాధా తెలిపారు. ఆకలితో అలమటించే వారికి భోజనాలు వండి పొట్లాలుగా తయారు చేసి అన్నదానం చేస్తున్నామన్నారు. దాతల సహాయ సహకారాలతో నిరంతరాయంగా భోజనాల కార్యక్రమాన్ని చేస్తున్నామని గంట రాధా తెలిపారు నిరంతరం ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్న దాతలకు, వంటలు చేసిన ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– ఆత్మీయ బాంధవుడు కట్కూరి**



తరంగాలు/ పరకాల: కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఈరోజు స్థానిక పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన కేక్ కట్ చేసిన నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పరకాల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి నిత్యం ప్రజల కోసం తపన పడే మంచి మనసున్న వ్యక్తి పరకాల మండల అధ్యక్షుడు దేవేందర్ అలాంటివారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడి పార్టీ కోసం ఎంతో ఆహర్నిశలు కృషి చేస్తున్న మహానుభావుడు వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకూ రవికుమార్, దావు పరమేశ్వర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, యూత్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెలి సదన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, ఉడుత సంపత్, మహమ్మద్ అలీ, కందుకూరి రాంప్రసాద్ పెండ్యాల ప్రతాప్ దాసరి రమేష్ పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో మార్చి 4న సోమవారం ప్రజావాణి రద్దు

**–జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున, రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుటచే వచ్చే సోమవారం మార్చి 4న సత్తుపల్లి పట్టణంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఖమ్మం కలెక్టరేట్ లోనూ ఉండదని, ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం



పినపాక/తరంగాలు మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన కటకోజుల వేణుగోపాల చారి ,గత కోన్ని సంవత్సరాల నుండి కిడ్ని సమస్యతో బాధ పడుతున్నాడు. వీరిది నీరూ పేద కుటుంబం కావడంతో వైద్య చికిత్సలకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏడూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్ కి చెందిన, విద్యార్థులు భాదితుడికి 4000/- రూపాయలను అర్దిక సహయం అందించగా,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 1000 రూపాయలు,మొత్తం 5000/- రూపాయలను శనివారం అందజేశారు. భాదితుడికి అండగా నిలిచిన విద్యార్థులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమం లో బుచ్చిబాబు,ఆదినారాయణ, సనప భరత్,సారయ్య,ఆశా కార్యకర్త గడ్డం జమున,ఉపాధ్యాయులు శ్రీకాంత్, సుధాకర్,స్థానికులు యన్నంపల్లి నరసింహారావు, తారక చారి,పాపాల వీర బాబు,తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు పట్టాలివ్వండి ధరణి సంస్కరణలు పేదలకు ఉపయోగపడాలి




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : దశాబ్దాల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్, బంజర భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధరణి పథకానికి చేపట్టే సంస్కరణలు పేద, మధ్యతరగతి రైతాంగానికి సానుకూలంగా ఉండాలని ధరణి రికార్డులకెక్కని లక్షలాది ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సి.పి.ఐ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానికి సి.పి.ఐ కార్యాలయం లో జరిగింది. సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలనా కాలంలో లక్షలాది మంది పేదలకు అసైన్డ్ భూములను పంపిణి చేశారని వాటిలో చాల వరకు అన్యాక్రాంతమయ్యా అన్నారు. కొందరు పారిశ్రామిక వేత్తలు, సంపన్నవర్గాలు అసైన్డ్ మెంట్ భూములు అక్రమించారని వాటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సి.పి.ఐ డిమాండ్ చేస్తుందన్నారు. దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న పేద రైతులకు గత తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలివ్వలేదని, భూములు సాగు చేసుకుంటున్నప్పటికీ రైతు బంధుకాని, రైతు బీమా కాని పొందడం లేదని ప్రసాద్ తెలిపారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అసైన్డ్, బంజర భూములు సాగు చేసుకునే రైతులు వేల సంఖ్యలో ఉన్నారని వారందరికీ లబ్ది జరిగే విధంగా చర్యలు తీసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పదేళ్ళ బి.ఆర్.ఎస్. పాలనలో అసంఘటిత వర్గ కార్మికులు సరైన వేతనాలు లేక అరకొర వేతనం కూడా సరైన సమయానికి రాక ఇబ్బందుల పడ్డారని అసంఘటిత రంగకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రమకు తగిన వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలందక అప్పుల పాలయ్యారని సత్వరం క్రమం తప్పకుండా వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవనిర్మాణ కార్మికులు, హమాలీలు, గుమస్తాలు, ఆటో కార్మికులు తదితరుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రసాద్ కోరారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల బాధ్యులు నిరంతరం సమస్యల పరిష్కారానికి స్థానిక పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు శింగు నర్సింహారావు. మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# మండల సర్వ సభ సమావేశంలో పాల్గొన్న బత్తుల ఎమ్మెల్యే

తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

మండల కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ వివిధ విభాగాలకు చెందిన మండల అధికారులు, కార్యదర్శులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.. అలాగే కార్యదర్శులు అందరూ నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని మీ ఉన్నత అధికారులకు తెలియబరిచి పరిష్కరించాలి.. అలాగే యం పిడిఓ ప్రతిరోజూ కనీసం రెండు గంటలు గ్రామాల్లోని కార్యదర్శులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ వారికి సూచనలు చేయాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# స్వయం పరిపాలన దినోత్సవం

తరంగాలు/కేసముద్రం/

శనివారం కేసముద్రం మండలంలోని కల్వల ఎం పి పి ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, విద్యార్థులందరూ చాల చక్కని వేషధారణతో చూడముచ్చటగా ఉందని అన్నారు. ఎంఈఓ గా శేకిడి వరుణ్ తేజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అరిపెల్లి ఉషశ్రీ మరియు విద్యార్థులందరూ తమ తమ పాత్ర లలో జీవించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం చిలుక నాగయ్య, రౌతు లక్ష్మీనారాయణ, గట్ల గోవర్ధన్, ఒంటెల సుమలత,చాపర్తి స్వరూప,పారుపల్లి ఉమేశ్వర్,సాంబరాజు, శ్రీమతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అభినందనలు

## -ఆలోజీ నాయక్

తరంగాలు/కేసముద్రం/

సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ వన్ మ్యాచులు ముగిశాయి . రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన ఇబ్రహీంపట్నం టీం కు లక్ష రూపాయల ప్రైజ్ మనీ , రన్నర్ అప్ గా నిలిచిన శంషాబాద్ జీరో టు జీరో టీం 50వేల ప్రైజ్ మనీ , తెలంగాణలో ఉన్న 33 జిల్లాల నుంచి సెలక్షన్ చేసి ఈ టోర్నమెంట్ కు ఎక్స్ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో బంజారా క్రీడాకారులను 16 టీంలుగా చేసి ఎల్బీ స్టేడియంలో మూడు రోజులపాటు అన్ని టీవీలలో కవర్ చేసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రతి టీం లో మంచిగా ప్రదర్శన చేసిన క్రీడాకారులకు బెస్ట్ ప్రైజ్ మనీ అవార్డు మరియు అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను భవిష్యత్తులో రంజీ,అండర్ 19 ఐపిఎల్, లాంటి టోర్లమెంట్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తామని పెద్దలు రాములు నాయక్ మరియు ఆర్గనైజింగ్ టీం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారుడు ఆలోజీ నాయక్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. తాను ఎన్నో కష్టాలు అనుభవించి ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన బంజారా క్రీడాకారులను వెలికి తీయడం మరియు అంతర్జాతీయ స్థాయి లెవెల్లో మొట్టమొదటిగా బంజారా చరిత్రలోనే అంత పెద్ద టోర్నమెంట్ నిర్వహించిన పెద్దలు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఆలోజీ నాయక్ తెలిపారు.




# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## -మహబూబాబాద్ రూరల్ సీఐ నరసయ్య

తరంగాలు/కేసముద్రం/

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య కోరారు. కేసముద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కేసముద్రం, మహబూబాబాద్ రూరల్, కురవి మండలాలకు చెందిన పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన వారు ఇరువర్గాలు రాజీ పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్సై ఎం.వంశీధర్ ఉన్నారు.



# ఆత్మీయ పలకరింపులో మన ఎమ్మెల్యే పాయం

-నమ్మిన వారి కోసం ఎంత దూరమైన ఆయన ప్రయాణం

-పినపాక మండలంలో పర్యటించిన శాసనసభ్యులు

పినపాక/తరంగాలు

అనారోగ్య కారణాలతో శతమాతమవుతున్న ప్రజలకు తన ఆత్మీయ పలకరింపులతో...మన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రయాణం కొనసాగుతుంది. తనను నమ్ముకున్న వారి కోసం, కార్యకర్తల కోసం ఎంత దూరమైనా ప్రయాణిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని శనివారం పలు కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. కిష్టాపురం గ్రామానికి చెందిన పాయం ప్రసాద్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే పాయం వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తన కుటుంబానికి తాను అండగా ఉంటానని ఆర్థిక సహాయం చేశారు. అనంతరం పినపాక మండలం సామర్లకోట గ్రామంలో బొగ్గ వెంకటేశ్వర్లు, సోమమ్మ దంపతుల కుమారుడు శ్రీను, సమత వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తూరు గ్రామానికి చెందిన గోగ్గల సూర్యకాంతం కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఖమ్మం మిర్చి మార్కెట్ పునర్నిర్మాణానికి కసరత్తు

## -తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రనైజేషన్) కొరకు మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించారు. ఇట్టి విషయంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజు వారీ గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయ గురించి కూల%శీ%కుశంగా వివరించడం జరిగినది. ప్రస్తుతము ప్రతి రోజు దాదాపుగా 70 నుంచి 80 వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్ కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దాదాపు 2 లక్షల బస్తాలు వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండ వసతులు కల్పించే విధంగా మార్కెట్ ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్నీ విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారుల అవసరాలు తీర్చే విధంగా 16.80 ఎకరాల విస్తీర్ణంతో పునః నిర్మించడానికి నిర్ణయించడం జరిగినది. ఇట్టి పునః నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00 కోట్లు ఖర్చు కాగలదని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్ లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పునఃనిర్మాణ పనులు అన్నీ ఒకేసారి కాకుండా దశల వారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్ మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

# కార్యకర్తల మనోభావాలు దెబ్బతీస్తున్న జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

-పార్టీలో గ్రూపులను ప్రోత్సాహించే వైఖరిని మార్చుకోవాలి..

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పై కాంగ్రెస్ కార్యకర్తలు ఫైర్..

తరంగాలు/వర్ధన్నపేట:

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం వర్ధన్నపేట కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బర్ల బాబుయువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బర్ల సతీష్ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, సీనియర్ నాయకులకు ఎలాంటి సమాచారం, సంప్రదింపులు జరుపకుండా జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పై,నాయకులపై నిందలు వేసి,ప్యాకేజి ల కోసం పార్టీ మారిన నాయకులను ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఎన్నికల ముందు ఇతర పార్టీల్లోకి వలస వెళ్లే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులను ప్యాకేజిలు మాట్లాడి కాంగ్రెస్ పార్టీని దెబ్బ కొట్టాలని పన్నిన కుట్రలను కార్యకర్తలు తిప్పికొట్టారని,అది గమనించి తిరిగి వేరే పార్టీల్లోకి వలస వెళ్లేందుకు ప్రేరేపించిన మీరు మళ్ళీ అదే నాయకులు,కార్యకర్తలను ఎలాంటి సంప్రదింపులు జరుపకుండా చేర్చుకోవడంలో ఆంతర్యం ఏంటని మండిపడ్డారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించే విధంగా జిల్లా అధ్యక్షురాలు ఒంటెద్దు పోకడలు,తాము చెప్పిందే వేదం అన్నట్టుగా కార్యకర్తలు,నాయకులను పట్టించుకోకుండా,పార్టీ కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించే విధంగా వ్యవహరించడం వల్ల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందని కార్యకర్తలు తీవ్ర ఆవేదన చెందుతున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని, కార్యకర్తలు,నాయకుల అభీష్టం మేరకు మాత్రమే ఇతర పార్టీల నుండి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో టీపీసీసీ అధ్యక్షులు,సీఎం రేవంత్ రెడ్డికి,పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎడిటర్ : రచ్చం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన నాయిని రాజేందర్ రెడ్డి



తరంగాలు /హనుమకొండ ప్రతినిధి

శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7 వ తేది నుండి 11 వ తేది వరకూ వేయి స్థంబాల గుడిలో జరిగే శ్రీ రుద్రేశ్వర స్వామి మాహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రుద్రేశ్వర స్వామి మాహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యరమంలో ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, హన్మకొండ ఎ.సి.పి దేవేందర్ రెడ్డి, డివిజన్ అద్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్,మాడిశెట్టి రాజ్ కుమార్, మాడి శెట్టి సతీష్,హన్మకొండ సి.ఐ. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ పనులు వేగవంతంగా చేయాలి

### – వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతంగా చేయాలని శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ,ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు ఎన్.హెచ్ 163 వరంగల్ నుండి ఖమ్మం, అలాగే కాజీపేట్ నుండి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల్లో వేగం పెంచాలన్నారు.లాండ్ ఆక్విజేషన్ పెండింగ్ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి కావాలని, పురోగతిపై వారంలోగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,నర్సంపేట ఆర్డీవో కృష్ణావేణి,కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి,ఇరిగేషన్ ఈ ఈ లు సాల్మన్,ఆంజనేయులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 17ఎంపి సీట్లు గెలిచి సోనియమ్మ కు బహుమతి గా ఇవ్వాలి...

### -పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం లో పాల్గొన్న డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ

తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ లో అన్ని పార్లమెంట్ స్థానాలు గెలిచి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి బహుమానంగా ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం హన్మకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎ ఐ సి సి ప్రతినిధి సుజాత పాల్, పార్లమెంట్ ఇంఛార్జి శ్రీ కత్తి వెంకట స్వామి, పాల్గొని విలేకరుల సమావేశం లో వరంగల్ పార్లమెంట్ లో భారీ మెజారిటీ తో గెలవాలని వారు నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశించారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలు కార్పొరేట్, పేదలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త యుద్ధ ప్రాతిపదికన కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. ఈ సమావేశం లో కార్పొరేటరు తోట వెంకన్న ,సరళ ,ఆరూరి సాంబయ్య ,నందిపక భాస్కర్, ప్రకాష్, రమేష్ ,జిల్లా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా ప్రజలు అత్యంత విశ్వాస పాత్రులు

-గత ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం జరిగింది...
-బంజారాలు విద్య,వైద్య, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలి...
-గిరిజనుల ఎదుగుదలకు తోడ్పాటునందిస్తా...
-ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సి రెడ్డి....



తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి:

బంజారా ప్రజలు అత్యంత విశ్వాస పాత్రులు అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ ముగింపు వేడుకకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి, ప్రభుత్వ విప్ ,డోర్నకల్ శాసన సభ్యులు డా, రామచంద్రు నాయక్, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య దళితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గం అభివృద్దిలో సంత్ సేవాలాల్ మహారాజ్ పాత్ర చాలా కీలకం. నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడా లాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతివీరుడు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు.బంజారా ప్రజలు అత్యంత విశ్వాసం పాత్రులు అని బంజారా ప్రజల్లో అత్యధిక మంది గూఢచార వ్యవస్థలో పనిచేసేవారు అని నిజాం సామ్రాజంలో గోల్కొండ కోటలో ప్రవేశించాలంటే భారీ తనిఖీల నడుమ లోపేట ప్రవేశానికి వదిలే వారు, వాటిలో ఒకటి ధార్వాజ పేరును బంజారా ధార్వాజగా పేరు పెట్టి ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండా కోటలోనికి కేవలం బంజారా ప్రజలకు మాత్రమే ఇ అవకాశం ఉండేది అని అంతటి నమ్మకస్తులు ఈ బంజారా ప్రజలు అని కొనియాడారు.బంజారా ప్రజలు విద్య, వైద్య, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలని సూచించారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆరూ గ్యారెంటీలను అమలు చేస్తాం అని, ప్రజల నమ్మకాన్ని కాపాడకుంటామని తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం జరిగిందని, మా ప్రభుత్వంలో ప్రత్యేక శ్రద్ధ చూపి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న అతిథిలకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మెమోంటోలు అందజేశారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా, రాంచంద్రు నాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, గిరిజన సంఘాల నాయకులు, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు, ఉన్నారు.





## వరంగల్ పార్లమెంట్ బరిలో సునీత ఆనంద్ కుమార్

-బొడ్డు సునీతకు టికెట్ కేటాయిస్తున్నట్లు అధిష్టానం మొగ్గు
-మంచి విద్యావేత్త,ప్రముఖ సామాజిక నేత,పేదల పెన్నిధి.
-సెయింట్ పాల్ హై స్కూల్ ప్రిన్సిపాల్
-ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య
-యువతకు విదేశాలలో ఉపాధి కల్పించేందుకు కృషి
-భర్త ఆనంద్ కుమార్ కు వరంగల్ పార్లమెంట్ అన్ని స్థానాలలో మంచిపట్టు ఉండటం



తరంగాలు /హనుమకొండ జిల్లా ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసేందుకు హన్మకొండ జిల్లాకు చెందిన విద్యావేత్త, ప్రముఖ సామాజిక నేత, పేదల పెన్నిధి సెయింట్ పాల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ బొడ్డు సునీత. సునీత భర్త ఆనంద్ కుమార్ టికెట్ ప్రయత్నంలో ఆనంద్ కుమార్ భార్య అయిన సునీతకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తున్నట్లు అధిష్టానం నుంచి అత్యంత సంక్లిష్ట సమాచారం. ఇటీవల హైదరాబాద్, ఢిల్లీలో పలువురు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలవడం జరిగింది.

**సునీత స్వస్థలం, విద్యభ్యాసం,వివాహం...**

సునీత హైదరాబాదులో 1972 జన్మించారు వీరి విద్యాభ్యాసం నర్సరీ నుండి పీజీ వరకు హైదరాబాద్ లోనే పూర్తి చేసుకున్నారు. బీఎస్సీ ఫ్యాషన్ డిజైనర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ బిఈడి పూర్తి చేసారు. 1998లో ఆనంద్ కుమార్ ని వివాహం చేసుకున్నారు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు...

**వివాహం అనంతరం సామాజిక కార్యక్రమాలు**

మొదట ఇంటర్నేషనల్ కాల్ సెంటర్ రన్ చేస్తూ కోచింగ్ ఇస్తూ వరంగల్ లోని విద్యార్థులకు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉపాధి కల్పించేవారు గ్రామాలలో ట్రైనింగ్ ఇచ్చి విదేశాలకు పంపించేవారు అంతేకాకుండా గ్రామీణ విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం చేసుకుంటూ ఇంజనీరింగ్ సీటు వచ్చి చదువుకోలేని పరిస్థితిలో ఉన్న చాలామంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసేవారు గ్రామాలలో ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి ట్రైనింగ్ ఇచ్చి విదేశాలకు కూడా పంపించారు. సునీత భర్త ఆనంద్ కుమార్ ప్రస్తుతం హనుమ కొండ సెయింట్ పాల్స్ హైస్కూల్ ఫౌండర్ గా ఉన్నారు. వీరికి హైదరాబాదులో కూడా మూడు చోట్ల విద్యాసంస్థలు ఉన్నాయి ఆనంద్ కుమార్ -సునీత పర్యవేక్షణలో నే ఆ విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి,అలాగే వీరి స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం వారి సొంత ఖర్చుతో పిల్లలకు బట్టలు పుస్తకాలు అవసరమైన వారికి ఉచిత విద్యను కూడా అందిస్తూ సునీత ఆనంద్ కుమార్ సేవ తత్పరతను చాటుతున్నారు....

**సునీత రాజకీయ ప్రస్థానం**

2023 అసెంబ్లీ ఎన్నికలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి వార్ రూమ్ ఇన్చార్జిగా పని చేశారు అలాగే 26 డివిజన్ లలో ని 245 బూతులను 28 కళాశాల విద్యార్థుల సహాయంతో పరివేక్షిం చారు,అలాగే ఎన్నికల ప్రచారం సజావుగా జరిగేలా చూసుకున్నారు. ఆనంద్ కుమారు కాకుండా వారి సతీమణి బొడ్డు సునీతకు మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సునీత సేవా కార్యక్రమాలు చూసి అధిష్టానం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మొగ్గు చూపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.



## భార్యను కాపురానికి పంపలేదని అల్లుడు అత్తమామలపై కర్రతో దాడి

### -గాయాలతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన బాధితులు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. భార్యను కాపురానికి పంపలేదని అత్తమామలపై అల్లుడు మద్యం మత్తులో విచక్షణ రహితంగా కర్రతో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపల గ్రామానికి చెందిన కొప్పుల ఆనంద్ రాజేశ్వరి దంపతులకు ముగ్గురు సంతానం కాగా ఆ ముగ్గురిలో పెద్ద కూతురైన దివ్య ను తిరుమలాయపాలెం మండలం హుస్నాబాద్ గ్రామానికి చెందిన పల్లి అశోక్ కి రెండు సంవత్సరాల క్రితం పెద్ద మనుషులు అంగీకారంతో వివాహం నిర్వహించారు కొంతకాలంగా అశోక్ దివ్య దంపతులు అన్యోన్యంగా ఉండటంతో వారికి ఒక కూతురు కలదు ఈ క్రమంలో అశోక్ కార్ డ్రైవింగ్ చేసుకుంటూ మధ్యాహ్నానికి బానిసై తరుచు భార్యతో గొడవ పడుతూ కొడుతూ అశోక్ తల్లి అన్న ఆడబిడ్డ మాటలు విని అధిక కట్నం కావాలని వేధిస్తూ దివ్య తల్లి రాజేశ్వరి పేరు మీద ఉన్న భూమిని అశోక్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ గొడవలు అత్తింటి వారు గొడవలు పెడుతున్నారు. ఈ క్రమంలో అశోకు తోడబుట్టిన వారి మాటలు విని శనివారం హుస్నాబాద్ లో రాజేశ్వరి ఆనంద్ పై అశోకు కుటుంబ సభ్యులంతా విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేయగా తీవ్ర గాయాలు కాగా ప్రాణాపాయ స్థితిలో భయంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన అశోక్ కుటుంబం పై కఠిన చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టి వారిపై వరకట్నం కేసు నమోదు చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.



# రాష్ట్రము లో బిఆర్ఎస్ కు విఆర్ఎస్ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

-బిజేపి,బిఆర్ఎస్ పార్టీలు డిల్లీ లో దోస్తీ గల్లిలో లొల్లి
-10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ అవినీతికి అండగా బిజేపి
-తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ సుజాత పాల్



తరంగాలు /హనుమకొండ ప్రతినిధి
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఏ.ఐ.సి.సి. అధికార ప్రతినిధి,తెలంగాణా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి సుజాత పాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు లేకున్నా రాష్ట్రాలు అభివృద్ధి చేసాం.యు పి ఏ ప్రభుత్వ హయంలో కాజిపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరి చేసాం కేంద్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాజిపేట కు మంజూరి చేసిన ఫ్యాక్టరీ ని తమిళనాడు కు తరలించారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లు లన్నింటికి కే.సి.ఆర్. వంత పాడాడు.కేంద్ర ప్రభుత్వం 3 నల్ల చట్టాలను ప్రవేశ పెట్టినప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఎందుకు నోరువిప్ప లేదు.బయటికి మాత్రం ఆ నల్ల చట్టాలను విమర్శిస్తున్నట్టు దొంగనాటకాలు ఆడిన బిఆర్ఎస్ పార్టీ అన్నారు.బిజేపి పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు డిల్లీ కి దోస్తీ గల్లిలో లొల్లి అన్నట్టుగా నాటకాలు చేస్తున్నారు.మీరు ఎన్ని పేర్లు మార్చిన కాంగ్రెస్ పార్టీకి ఒరిగేది ఏమి లేదు బిజేపి బిఆర్ఎస్ పార్టీలు ఒక తాను ముక్కలే..రాష్ట్రము లో 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ అవినీతికి అండగా బిజిపి 10 సంవత్సరాల ప్రధాని అప్రజాస్వామ్య పాలనకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంది, వీరిద్దరు తోడూ దొంగలే..రాష్ట్రము లో బిఆర్ఎస్ కు విఆర్ఎస్ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు దేశంలో అవినీతి పోవాలంటే,ప్రజాస్వామ్యం బ్రతకాలంటే, రాజ్యాంగం నిలవాలంటే కాంగ్రెస్ గెలవాలి.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావలి,వరంగల్ విప్లవాల గడ్డ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరుచున్నాను .

వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి కత్తి వెంకటస్వామి
ఒబిసి డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ....రాచరిక పాలనకు చరమగీతం పాడాలి.వరంగల్ పోరాటాల గడ్డ, మరోసారి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మమ్ముల్ని ఆశీర్వదించండి.దళిత ఏం.పి.ని కనీసం పక్కన కూర్చొనే అవకాశం ఇవ్వని బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలి.వరంగల్ అభివృద్ధిని అటకెక్కించి,ఖాజీపేట కోచ్ ఫాక్టరీ ని పక్క రాష్ట్రానికి ఇచ్చి,వరంగల్ ప్రజలను మోసం చేసిన బిజిపి బిఆర్ఎస్ లకు తగిన గుణపాఠం నేర్పాలని అభిమాన ధనులైన ఓరుగల్లు పోరుగల్లు బిడ్డల్ని కోరుతున్నామన్నారు.

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి
వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడతూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనుదినం ప్రజల్లో ఉంటున్నాం.ఆరు గ్యారంటీలనే కాదు ఇన్నాళ్ళు ఆదరణకు నోచుకోని ప్రజల ఆక్రందనలను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన డివిజన్ లలో సమస్యలను పరిష్కరిస్తున్నాం.స్థానికంగా జరిగిన అవినీతిని త్వరలో బట్ట బయలు చేస్తాం.కే.సి.ఆర్ కాలంలో మాటలు పడిపోయిన లీదర్లందరూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.ఒక్కసారి గతంలో వరంగల్ కు జరిగిన అన్యాయం గురించి మీరు ఎందుకు పెదవి విప్పలేదో ఆత్మ విమర్శ చేసుకోండి.ప్రజలు వీరికి కర్రు కాల్చి మరోసారి వాత పెట్టే రోజులు ముందున్నాయని అన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...



తరంగాలు/పాలకుర్తి:
కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.శనివారం పాలకుర్తి నియోజక వర్గంలోని వివిధ మండలాలలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. దేవురుప్పల మండలం రామచంద్రపురం,రాబోజి గూడెం, చౌదురు గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేర్చుతామని అన్నారు.ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామని, ఈ నెల 11న నిరు పేదల సొంతింటి కళ నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ప్రభుత్వాల లాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదని ఇది నిజమైన ప్రజా ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# హామీలను దశలవారీగా నెరవేరుస్తా

-అప్పులున్నా ఉద్యోగులకు ఫస్ట్ తారీఖునే జీతాలు
-డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచంద్రు నాయక్



తరంగాలు /నరసింహుల పేట
కెసిఆర్ గెలిచి ఉంటే ప్రతి ఒక్క వస్తువుకు రేటు పెరిగేదని ప్రభుత్వం అప్పుల్లో ఉన్న కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఉద్యోగికి నెలకు మొదటి రోజు జీతాలను చేస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మండలంలోని పడమటి గూడెం గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని లబ్ధిదారులకు జీరో బిల్లును అందించారు. మండలంలో4300 విద్యుత్ కలెక్షన్లుగాను 2632 మంది గృహజ్యోతి పథకాన్ని మొదటి విడతగా అర్హుల గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు విద్యుత్ వినిపించుకునే వారు ఈ నెల నుంచి విద్యుత్ బిల్లు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజున ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ ఉన్నామని తెలిపారు . పేదవారికి 500 రూపాయలు గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందజేస్తున్న తెలిపారు. కేసీఆర్ లాగా ధనికులైన భూస్వాములకు రైతుబంధు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వేయదని పేదవారికి కోసం పనిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు దృష్టిలో పెట్టుకొని 16వేల డీఎస్సీ పోస్టులకు భర్తీ చేయనున్నది అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదవారికి పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈ మధుసూదన్, ఏఈ పాండు నాయక్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, జిల్లా నాయకులు ఈర్రి లింగారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దసరా నాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లయ్య, యూత్ అధ్యక్షుడు చిర సతీష్, సల్ల మధు, రేఖ అనిల్ యాదగిరి ,మున్వర్ తదితరులు పాల్గొన్నారు


# పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

-కే మ్యాక్స్ వైస్ చైర్మన్ మాదాసి సురేష్



తరంగాలు/ఆత్మకూర్:
నిస్వార్థ ప్రజా సేవకుడు, నిజమైన ప్రజానాయకుడు, పేదల డాక్టర్ గా పేరుగాంచి విద్య,వైద్య,ఆర్థిక రంగాలలో దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కేమ్యాక్స్) వ్యవస్థాపక చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని వైస్ చైర్మన్ మాదాసి సురేష్ కోరారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అక్కంపేటలో ఆయన మాట్లాడుతూ ఒకపక్క ఉన్నతమైన వైద్య రంగంలో స్థిరపడి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర పేద వర్గాలకు నామ మాత్రపు ఫీజులతో, ఉచిత వైద్యాన్ని అందిస్తూనే కే మ్యాక్స్ అనే సహకార సంస్థను ఏర్పాటు చేసి పేదలు విద్య,వైద్య,ఆర్థిక రంగాలలో పురోగతి సాధించడానికి డాక్టర్ పెరుమాల రామకృష్ణ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. మొదటి నుండి క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా పార్టీ బలోపేతానికి విజయానికి డాక్టర్ రామకృష్ణ పనిచేశారని ఆయనకు ఎంపీగా అవకాశం కల్పించి న్యాయం చేయాలని ఇందుకు పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికర్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ పెరుమల్ల రామకృష్ణకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ టికెట్ ను ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే మ్యాక్స్ సభ్యులు గిన్నారపు మైబు, గిన్నారపు ప్రసంగి, మాదాసి శ్రీనివాస్, మేకల సాంబయ్య, గిన్నారపు కిరణ్, సిలువేరు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన అబ్బిడి రాజిరెడ్డి



తరంగాలు/హైదరాబాద్ :
తెలంగాణ అసెంబ్లీ లో స్పీకర్ ఛాంబర్ లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తో కలిసి వర్ధనపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను కలిసిన అడ్వకేట్ కందుకూరి రజనీకాంత్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వరరావు దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని శాలువా తో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కందుకూరి రజినీకాంత్ వారు ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఎప్పటికీ వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుణ్య దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కందుకూరి రజినీకాంత్, అడ్వకేట్, ఎంబీఏ ఎల్ ఎల్ బి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి




-జూన్ రెండు నాటికి పూర్తీ స్థాయిలో ఉద్యోగకల్పన
-ప్రస్తుత డిఎస్సి ఆరంభం మాత్రమే
-క్యాంప్ ఆఫీసులో నిరుద్యోగుల సంబురాలు
-కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

తరంగాలు/మహబూబాబాద్:
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండు నాటికి పూర్తిస్థాయిలో ఉద్యోగ కల్పన కల్పిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సి ప్రకటించిన నేపథ్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ పదేళ్ల ప్రజా హక్కుల విధ్వంసపు పాలనను పాతరేసి తెలంగాణ ప్రజలు నవ శకానికి నాంది పలికారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్టుగానే ఆరు గ్యారంటీలలో భాగంగా మెగా డీఎస్సి వేశామని అన్నారు. గత దశాబ్ద కాలంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్బడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఏర్పడిన నూరు రోజుల లోపే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాష్ట్రంలో ని అన్ని శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వలో నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. వచ్చే పట్టభద్రుల, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, రావిశెట్టి చంద్రశేఖర్, ఎడ్ల రమేష్, గోనె శ్యామ్, అంబటి మహేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, స్వామి నాయక్, ఫయాజ్, ఆనంతుల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI: TELTEL/2022/83463

# రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా గంభీర్



తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు బీజేపీ ఎంపీ, భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ తెలిపారు. ఈ మేరకు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ ఆయన ఎక్స్ ట్వీట్ చేశారు. 'క్రికెట్ పైల పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకే రాజకీయాలకు దూరమవుతున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మోదీ , అమిత్ షాకుకృతజ్ఞతలు' అని ఆయన పేర్కొన్నారు. కాగా గంభీర్ ప్రస్తుతం తూర్పు ఢిల్లీ ఎంపీగా కొనసాగుతున్నారు. గౌతమ్ గంభీర్ 2019 మార్చి 22న భారతీయ జనతా పార్టీలో చేరి 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా తూర్పు ఢిల్లీ నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అర్విందర్ సింగ్ లవ్లీపై 3,90,391 ఓట్ల మెజారిటీతో తొలిసారి లోక్‌సభ సభ్యుడిగా గెలిచారు.

# సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి ఇషాన్ ఔట్



భారత యంగ్ క్రికెటర్ ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్ జాబితా నుంచి తొలగించడంతో అతని భవిష్యత్తు ప్రమాదంలో పడింది. కిషన్ మానసిక అలసట కారణంగా దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ నుంచి వైదొలిగాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. జాతీయ జట్టుకు ఆడేందుకు అనుమతించకపోతే దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లను అనుమతించాలని బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇషాన్ దీనిని పట్టించుకోలేదు. పాండ్యా సోదరులతో కలిసి 2024 కోసం సిద్ధం చేయడానికి బరోడాకు బయలుదేరాడు. కిషన్ ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీసీఐ అతడిని వార్షిక ఒప్పందం నుంచి తప్పించింది. బరోడాతో జరిగిన రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లో ముంబై తరపున ఆడనందుకు ఇషాన్ కిషన్ మాత్రమే కాకుండా శ్రేయాస్ అయ్యర్ కూడా నుంచి తీవ్రమైన చర్యను ఎదుర్కొన్నాడు. ఇద్దరూ వారి కాంట్రాక్ట్‌ల నుంచి తొలగించబడ్డారు. స్టార్ ఆటగాళ్లను తొలగించడానికి బీసీసీఐ స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. కానీ, ఆటగాళ్లను కాంట్రాక్ట్‌కు పరిగణించలేదని ధృవీకరించింది. ఇప్పుడు, లో ఒక నివేదిక ప్రకారం, %దీజజ×% ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ సందర్భంగా ఇషాన్ కిషన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో ఆడాలని కిషన్‌ను బీసీసీఐ కోరింది. కానీ, వికెట్ కీపర్-బ్యాటర్ దీనికి కూడా నో చెప్పాడంట. టెస్టు క్రికెట్ ఆడేందుకు ఇంకా సిద్ధంగా లేనంటూ చెప్పినట్లు తెలుస్తోంది. కిషన్ నిరాకరించిన తర్వాత, బోర్డు కేఎస్ భరత్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌ను ఎంపిక చేసింది.మార్చి 7 నుంచి భారత్-ఇంగ్లండ్ ఐదో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. రాహుల్ ఇంకా ఫిట్‌నెస్‌ను తిరిగి పొందకపోవడంతో ఆటకు దూరంగా ఉన్నాడు. క్వాడ్రిస్ప్ స్నాయువు గాయంపై నిపుణుల అభిప్రాయాన్ని తీసుకోవడానికి రాహుల్ లండన్ వెళ్లాడు. అలాగే, నాలుగో టెస్టు నుంచి విశ్రాంతి తీసుకున్న పేసర్, వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్టుకు తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రానున్నాడు.

# తేలనున్న రిషబ్ పంత్ భవితవ్యం



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ 2022 నుంచి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉంటున్నాడు. కారు ప్రమాదం తర్వాత త్వరగా కోలుకున్న రిషబ్ పంత్, ఇప్పుడు రాబోయే %ఖూూ% 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడబోతున్నాడు. దీని కోసం అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఎదురుచూస్తున్నారు. అయితే దీనికి ముందు, ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సౌరవ్ గంగూలీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. తాను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. అందుకే నేషనల్ క్రికెట్ అకాడమీ అతనికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇస్తుంది. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 5న (అంటే 48 గంటల తర్వాత) జరగనుంది. దీని తర్వాత మాత్రమే మేం పంత్ కెప్టెన్సీ కోసం బ్యాకప్ ఎంపికను పరిశీలిస్తామం. కాబట్టి మేం పెద్దగా హైప్ సృష్టించడం లేదు. అతని ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.సౌరవ్ గంగూలీ ఇంకా మాట్లాడుతూ.. మరి పంత్ ఎలా చేస్తాడో చూడాలి. అతను ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే అతను ఢిల్లీ క్యాపిటల్స్ క్యాంపులో చేరగలడు. అందువల్ల మనం పెద్దగా అంచనా వేయలేం. వికెట్ కీపింగ్ విషయానికి వస్తే, మాకు కుమార్ కుషాగ్రా, రికీ భుయ్, షాయ్ హోప్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి అద్భుతమైన ఎంపికలు కూడా ఉన్నాయంటూ చెప్పుకొచ్చాడు.రిషబ్ పంత్ 2022 సంవత్సరం చివరిలో డిసెంబర్ నెలలో ఢిల్లీ నుంచి రూర్కీ ఇంటికి వెళ్తుండగా ఘోర కారు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నుంచి పంత్ ప్రాణం తృటిలో బయటపడింది. కానీ, ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అనేక శస్త్రచికిత్సల తర్వాత, అతను మళ్లీ మైదానంలోకి రావాలని ప్లాన్ చేశాడు. పంత్ గత రెండేళ్లుగా క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్నాడు. అతని పునరాగమనం కోసం అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే %ఖూూ% 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి మ్యాచ్ మార్చి 23న జరగనుంది. ఈ మ్యాచ్‌లో పంత్ పునరాగమనం చేస్తారని అందరూ ఎదురు చూస్తున్నారు.



# ఎన్నికల్లో పోటీ చేయడం లేదు: యువరాజ్

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోతాను పోటీ చేయనున్నట్టు మీడియాలో వచ్చిన వార్తలను భారత స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఖండించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీదారుగా యువరాజ్ పేరు ఉన్నట్టు ఇటీవల వార్తలు వ్యాపించారు. అయితే రెండుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన యువరాజ్.. ఈ వార్తలను ఖండించారు. యువరాజ్ తన యువికెన్ ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తానని చెప్పాడు. "మీడియా నివేదికలకు విరుద్ధంగా, నేను గురుదాస్‌పూర్ నుండి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు" అని యువరాజ్ పోస్ట్‌లో రాశాడు. రాజకీయాల కన్నా ప్రజలకు సాయం చేయడమే తనకు ఇష్టం అని, 'యువీకెన్?' ఫౌండేషన్? ద్వారా.. తన దాతృత్వ ప్రయత్నాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘటించాడు. భారత మాజీ క్రికెటర్ యువరాజ్? సింగ్, తన తల్లి షబ్నమ్ సింగ్?తో కలిసి ఇటీవలే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై విపరీతంగా చర్చలు జరిగాయి. గురుదాస్?పూర్? నుంచి ఆయన పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగాయి.




# ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన రికార్డు

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. కంగారూ జట్టు సారథిగా 100 వికెట్లు పడ గొట్టాడు. న్యూజిలాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో డారిల్ మిచెల్ ను ఔట్ చేసిన కమిన్స్ 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో ఈ ఘనతకు చేరువైన పదో కెప్టెన్ గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు భార త మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ షాన్ పొలాక్, పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్, వెస్టిండీస్ ఆల్ రౌండర్ జేసన్ హెూల్డర్లు ఈ ఫీట్ సాధించారు. కెప్టెన్గా వందకు పైగా వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పాక్ మాజీ సారథి ఇమ్రాన్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇమ్రాన్ 71 ఇన్నింగ్స్ లో 187 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ 58 ఇన్నింగ్స్ ల్లో 111 వికెట్లు తీయగా.. షాన్ పొలాక్ 50 ఇన్నింగ్స్ ల్లో 103 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్ నాయకత్వంలో ఆసీస్ సంచలన విజయాలు సాధించింది. 2023లో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్లో భారత జట్టును ఓడించిన కమిన్స్ సేన టెస్టు గదను సొంతం చేసుకుంది. అనంతరం వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమిండియను చిత్తు చేసి ఆరోసారి విశ్వ విజేతగా అవతరించింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**